కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

భువనగిరి : పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం బీసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్, శ్రీనివాస్‌నేత,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహ, బాలనర్సయ్య, అంజనేయులు, వెంకటేశ్వర్లు, జంగయ్య, వెంకటరమణ, శివ, సంజీవ, సంజీవ, ఉదయ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు బర్రె జహంగీర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో గురువారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు జడల అమరేందర్ గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, పోచం కన్నయ్య, పోచం భిక్షపతి, గుండు ప్రసాద్, వేముల నర్సయ్య, జెల్ది రాములు, పోచం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, పట్టణ అధ్యక్షుడు ముత్తినేని తిరుమలేష్, కె.నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, బయ్యని రాజు, టంగుటూరి వెంకన్న పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నిలిగొండ మత్స్యగిరి, నోముల రమేష్, యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, సలహాదారుల మండలి డైరెక్టర్ చిలువేరు కాశీనాథ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఫౌండేషన్ అధ్యక్షుడు కర్నాటి పాండు, వైస్ ప్రెసిడెంట్ తడక వెంకటేశం, జ్ఞానేశ్వర్, భారత వాసుదేవ్, తడక యాదగిరి, మెరుగు శశికళ, సీత వెంకటేశం, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, రవి, మధు, కృష్ణ, భిక్షపతి, రమేష్, రుద్ర శ్రీశైలం, బస్వలింగం, దయానంద్, బాబు, శ్రీనివాస్, గణేశ్, నీలమ్మ, పాల్గొన్నారు.



భువనగిరి : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని అఖిల భారత పద్మశాలీ అన్నదాన సత్ర భవన్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం కార్య అధ్యక్షుడు దీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, కాటబత్తిని అంజనేయులు, నాగభూషణం, పులగం చక్రపాణి, కైరంకొండ సుధీర్, మధు, అంకం నర్సింహ, ఎక్కలదేవి నరహరి, గుజ్జ బలరాం, గుజ్జ నిర్మల, రాజు, వెంకట్, శేఖర్ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ దుడుక ఉప్పలయ్య, సంఘం సభ్యులు మధు, రమేష్, గోపాల్, సత్యనారాయణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సురపల్లి శివాజీ, వంగరి రఘు, మేకని రామకృష్ణ, విడం సాయికిశోర్, మేకని యాదగిరి, విడం వెంకటేశం, శ్రీను, మణుపురి దాసు, సత్యనారాయణ, వెంకటేశం, అశోక్, లక్ష్మీనారాయణ, అంబరీష్, సత్యనారాయణ తదితరులున్నారు.



యాదగిరిగుట్ట : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్, ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి ఉదయ్‌కుమార్, నాయకులు నోముల యాదగిరి, సుల్తాన్ పురుషోత్తం, రచ్చ గోవర్ధన్, వంగ శ్రీనువాస్, డాక్టర్ అంబటి రాజు, భిక్షపతి పాల్గొన్నారు.

రాజాపేట : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం మండలంలోని చల్లూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్, పద్మశాలీ కుల సంఘం పెద్దలు పెంట లక్ష్మీనర్సయ్య, శ్రీహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామన్నపేట : ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ చిరస్మరణీయుడని పద్మశాలీసంఘం పట్టణ అధ్యక్షుడు రచ్చ యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కైరంకొండ నాగభూషణం, పున్న వెంకటేశం, అప్పం లక్ష్మీనర్సు, బడుగు రమేష్, జెల్ల వెంకటేశం, సంగిశెట్టి సుదర్శన్, వనం విఠల్, కైరంకొండ నందు, సూరపల్లి యాదగిరి, గంజి అశోక్, సత్తయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం లక్ష్మణ్ బాపూజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవా సమితి అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి, సేవా సమితి ప్రధానకార్యదర్శి పెద్ది జగదీష్, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, తిరందాసు ధనుంజయ, శ్రీధర్‌బాబు, ఊడుగు మల్లేష్, వనం ధనుంజయ, గోశిక నర్సింహ, గుర్రం నర్సింహ, గోశిక రవి, అమృతం దశరథ, బాలరాజు, కర్నాటి శ్రీశైలం, పాండురంగం పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అడ్డగూడూరు : కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతుల దేవాంజీ, సైదులు, బీరుమల్లు, మధు, మత్యగిరి, అఖిల్, నర్సయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పుట్ట మల్లేషం, దాసి సంతోష్, బీజేపీ నాయకలు పడాల శ్రీనివాస్, ,చిరిగె శ్రీనివాస్, బడుగు జహంగీర్, ఎజాజ్, లోకేష్, సంపత్ పాల్గొన్నారు.



రామన్నపేట : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు



సంస్థాన్ నారాయణపురం : లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



ఆలేరురూరల్ : కొండా లక్ష్మణ్‌బాపూజీకి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అడ్డగూడూరులో..

సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

భువనగిరిటౌన్ : అవినీతి రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ కోరారు. గురువారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ సుమితకు సమాచారం కోసం సమాచార హక్కు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం అమల్లోకి వచ్చి 18 సంవత్సరాలు గడిచినా ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో బత్తుల గణేష్, బాలయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోట

యాదగిరిగుట్ట: ఆలేరు గడ్డ బీఆర్ఎస్‌కు కంచుకోట అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం మోటకొండూర్ మండలం కాటేపల్లి, అమ్మనబోలుకు చెందిన కాంగ్రెస్, జనసేన, బీఎస్పీకి చెందిన నాయకులు పల్లపు అంజయ్య, శివరాత్రి రాములు, వెంకటేష్, కొడుతల లక్ష్మయ్య, గంధమల్ల వెంకటేష్, క్యాసగల్ల శ్రీకాంత్, ఎర్రవెల్లి శ్రీకాంత్, క్యాసగల్ల సురేష్, వి.సాయిలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొట్ల యాదగిరి, మల్లేషయాదవ్, సర్పంచ్‌లు రాజు, నర్మద భాస్కర్, బీసు క్రిష్ణంరాజుగౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన వివిధపార్టీల నాయకులు గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు ప్రకాష్, యూత్‌విభాగం మండలఅధ్యక్షుడు బత్తుల వెంకటేశం, ఉపసర్పంచ్ బత్తిని మహేష్, పులిపలుపుల వీరస్వామి పాల్గొన్నారు.

మాద్గుల యాదిరెడ్డికి నివాళి

భూదాన్‌పోచంపల్లి : మండల ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి సోదరుడు ప్రముఖ వ్యాపారవేత్త మాద్గుల యాదిరెడ్డి సంతాప సభను గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్‌లు కందాడి భూపాల్‌రెడ్డి, లింగంయాదవ్, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, బందారపు లక్ష్మణ్, సీత వెంకటేశ్, సర్పంచ్ మన్నె పద్మారెడ్డి పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

ఆత్మకూరు(ఎం): చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఎడ్ల అనిత మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, గుర్రం చైతన్య, మమత, సత్తమ్మ, విజయలక్ష్మి, రజిత పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మహిళా రిజర్వేషన్ బిల్లు కేంద్ర క్యాబినేట్ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం బీజేపీ మహిళా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలకు చట్టసభల్లో 33శాతం బిల్లు ఆమోదించడం ఎంతో గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, కీర్తన, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మ దహనం



భువనగిరిటౌన్ : మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ,ఎస్సీ,ఎస్టీలకు 93 శాతం వాటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ మాట్లాడుతూ అగ్రవర్ణ కులాలకు చెందిన మహిళల కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టారన్నారు. ధర్నా చేస్తున్న పార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు నర్సింగ్, గాలయ్య, సంజీవ, శివ,శ్రీను యాదవ్, వినోద్ యాదవ్, వివిధ మండల నాయకులు శ్రీకాంత్, మహేష్, ప్రవీణ్, నరేందర్, కృష్ణ, శివ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో గురువారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును గురువారం దహనం చేశారు. కార్యక్రమంలో నల్ల నరేందర్,నర్సింగ్, గాలయ్య,సంజీవ,శివ, శ్రీను,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్, ఇమ్యూనైజేషన్‌పై అవగాహన ఉండాలి

ఆలేరురూరల్ : వ్యాక్సిన్, ఇమ్యూనైజేషన్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక టీఎన్జీఓ భవన్‌లో అక్షన్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ ఇమ్యూనైజేషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షన్ ఎయిడ్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండీ ఇర్ఫాన్, హెల్త్ ఎడ్యుకేషన్ సత్యనారాయణ, డాక్టర్ నవీన్, ఎస్తేరా, రాణి, సురుపంగ శివలింగం, కుర్షిద్ పాషా, పెద్దలక్ష్మి, మాధవి, చంద్రకళ, ప్రేమలత, కవిత, స్వప్న, శ్రావణి పాల్గొన్నారు.

●వినాయక చవితి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా గురువారం వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. గణనాథుడి విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆత్మకూరు(ఎం) : పూజలు చేస్తున్న భక్తులు



భువనగిరి : నెమలి పింఛాలతో తయారు చేసిన గణపతి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరి : అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో భాగంగా గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు రూ.26వేల వేతనం ఇవ్వాలి

బొమ్మలరామారం : పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు రూ.26వేల వేతనం ఇవ్వాలని పలువురు అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. కార్యక్రమంలో ప్రమీల, కర్ణ, మంజుల, తేజ,రోశమ్మ, లక్ష్మి, మంగ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు గురువారం ఆయన తన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాదం విష్ణు, కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు, అంగన్‌వాడీటీచర్లు సునీత, మంగ, రుక్మిణి, జంగమ్మ, పారిజాత, శివరాణి, పావని, లక్ష్మమ్మ, చంద్రమ్మ, సరస్వతీ పాల్గొన్నారు.

రాజాపేట : తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు తలపెట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూర్గు స్వప్న పాల్గొన్నారు.

రామన్నపేట : హక్కులకోసం పోరాడుతున్న అంగన్‌వాడీ ఉద్యోగులను అధికారులు బెదిరించడం సరికాదని సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మెలో భాగంగా గురువారం మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ఎస్ఎఫ్ఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, సైదులు, లలిత, మంజుల, బద్రున్నిసా, సమత, పుష్ప, వసంత, స్వరూప, అనసూర్య, సరళ, కవిత పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

అడ్డగూడూరు : ఆర్టీసీ బస్సు బోల్తా పడి మృతి చెందిన మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన చుక్క యాకమ్మ(53) కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో రూ. లక్ష ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి కొమ్ము సత్యనారాయణ, ఎంపీటీసీ మెర్రి బాలమ్మ, జ్యోజి, నర్సిరెడ్డి, వెంకన్న ,గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు. అదేవిధంగా టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ , తుంగతుర్తి నియోజకవర్గ నా యకులు ఇటికాల చిరంజీవులు గురువారం చుక్క యాకమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటికాల చిరంజీవి రూ.10 వేలు, జ్ఞానసుందర్ రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. బస్సు ప్రమాదంలో గాయాలైన చుక్క అవిలమ్మ రూ. 3 వేలు అందజేశారు. కార్యక్రమంలో గోవర్ధన్ భాస్కర్, మల్లేష్, చంద్రమయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: కోనాపూర్ గ్రామంలో గుర్రాల లక్ష్మీపతి, వీరారెడిపల్లి గ్రామానికి చెందిన బైరపాక పోచమ్మ మృతి చెందారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి గురువారం మృతుల కుటుంబాలకు రూ. 5వేల చొప్పున అందజేశారు.

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన బందారపు రాములమ్మ ఇటీవల మృతి చెందింది. ఏజేఆర్ సేవ ఫౌండేషన్ అధినేత జంగారెడ్డి గురువారం అందజేసిన రూ.5వేల ఆర్థికసాయాన్ని ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

మహిళా బిల్లులో రిజర్వేషన్లు కేటాయించాలి

మోత్కూరు : చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమోదించిన బిల్లులో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు రిజర్వేషన్లు కేటాయించాలని బీఆర్ఎస్ నాయకుడు మర్రి అనిల్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో రిజర్వేషన్లు లేకుండా చేయడం రాజ్యాంగ విరుద్ధమవుతుందన్నారు.

సంక్షిప్త సమాచారం

పల్లెప్రకృతి వనం పరిశీలన

గుండాల : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లెప్రకృతి వనాన్ని గురువారం ఎంపీడీఓ జి.శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాటిన మొక్కలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నవనీత ఉన్నారు.

వడపర్తిలో ఉచిత వైద్యశిబిరం

భువనగిరి : మండలంలోని వడపర్తి గ్రామంలో గురువారం సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఇంద్ర, హరి, రవితేజరెడ్డి,యశ్వంత్, హర్షిత పాల్గొన్నారు.

అర్హులకే దళితబంధు ఇవ్వాలి

వలిగొండ : అర్హులకే దళితబంధు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సభల్లోనే దళిత బంధు పథకం లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో కందడి సత్తిరెడ్డి, గర్దాసు నరసింహ , సత్య, రాములు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్ట్

ఆత్మకూరు(ఎం): ఎస్సీ వర్గీకరణకు బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమంలో పాల్గొనకుండా ముందస్తుగా స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో గట్టు రాజు, గట్టు జ్ఞానేశ్వర్, గట్టు నర్సింహ ఉన్నారు.

అరెస్టులు చేయడం సరికాదు

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలన్న డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన రహదారుల దిగ్బంధనాన్ని అడ్డుకునేందుకు తమ శ్రేణులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి గురువారం ఒక ప్రకటనలో ఖండించారు.

మల్లెపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలి

వలిగొండ : ఆవాస గ్రామంగా ఉన్న మల్లెపల్లిని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు గురువారం సర్పంచ్ బోళ్ల లలితకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు, ఈతాప నర్సింహ, బుంగమట్లు సుధాకర్, రేగు కొమురయ్య, కుక్కల శ్రీనివాస్, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం సర్పంచ్‌కు సన్మానం

రామన్నపేట : జిల్లా స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పొందిన సిరిపురం సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సును గురువారం పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బడుగు రమేష్, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పొలగోని యాదయ్య, వార్డు సభ్యులు జెర్రిపోతుల అక్షిత, పోలెపాక పద్మ, పున్న విజయలక్ష్మీ, పవుడాల శివగణేష్, బొడ్డుపల్లి శంకరయ్య కారోబార్ తుంగ యాదగిరి, కంకల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి..

రాజాపేట : బదిలీపై వెళ్తున్న మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయురాలు మల్లెమాలను గురువారం మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపురి వెంకట్‌రాంరెడ్డి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, నాయకులు ఉపేందర్ శాలువాతో సన్మానించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ..

చౌటుప్పల్ : రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిని గురువారం పట్టణ కేంద్రంలోని గణేష్‌నగర్ కాలనీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన్నె ప్రభాకర్‌రెడ్డి, సుర్కంటి భుజంగరెడ్డి, శ్రీనివాస్, వెంకటాచారి, లక్ష్మయ్య, ప్రశాంత్ కుమార్, పెద్దిరెడ్డి, వెంకటాచారి పాల్గొన్నారు.

రజకుల శ్మశాన వాటికను కాపాడాలని వినతి

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో రజకుల శ్మశాన వాటికను కాపాడాలని కోరుతూ రజక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసరావుకు గురువారం వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో తిరుమలనాథ స్వామి రజక సహకార సంఘం అధ్యక్షులు జూపల్లి జంగయ్య, పాండు, భూములు, వీరేశం, బాబు, రాజయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చేనేత మిత్ర పథకం అమలు చేయాలని వినతి

భువనగిరిటౌన్ : జియోట్యాగ్ నెంబర్ కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి చేనేత మిత్ర పథకం అమలు చేయాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం జౌళి శాఖ జిల్లా అధికారి విద్యాసాగర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జెల్ల గణేష్, పసునూరి సురేష్, ఇపూరి శంకరయ్య, వనం బాలయ్య, గుర్రం పరమేష్, జెల్ల శ్రీరాములు కొంపల్లి రాజు, బొల్ల రామనారాయణ, మురళి పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

మోటకొండూర్ : మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లూరి అంజనేయులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల హెచ్ ఎం కేతిరెడ్డి రఘురాంరెడ్డికి గురువారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పోచయ్య, కేతమ్మ, యాదగిరి ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తుర్కపల్లి: కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల నూతన కమిటీని ఆ కమిటీ అధ్యక్షుడు ధీరావత్ పట్టు నాయక్ అధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా నూనవత్ ఉమ్లానాయక్, ధారవత్ రమేష్‌నాయక్, గుగులోత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా ధారవత్ విజయ్‌నాయక్, కార్యదర్శులుగా గుగులోత్ ఉపేందర్, ధారవత్ రవి, సహాయ కార్యదర్శిగా గుగులోత్ లక్ష్మన్, ధానవత్ మంగు, నూనవత్ సురేందర్, నూనవత్ మహేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ శంకర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, రఘు, పవన్‌రాజు, బాలుయాదవ్, సురేందర్‌నాయక్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మోత్కూరు : తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సిరిపంగి అరవింద్ కల్యాణ్ అన్నారు. గురువారం మోత్కూరులో జన సేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని పలువురికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పొలుసు వెంకటేష్ గౌడ్, మీసాల మహేష్, అనిల్, శివ, పవన్, సాయి, సంపత్, యాకస్వామి, బూడిద పవన్, యాసిన్, శేఖర్, చరణ్, నాగరాజు, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులను గోదావరి జలాలతో నింపాలి

భువనగిరిటౌన్ : మూసీ పరివాహక ప్రాంతంలోని చెరువులను గోదావరి జలాలతో నింపాలని కోరుతూ గోదావరి జలాల సాధన సమితి కన్వీనర్ పిట్టల అశోక్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఏఓ జగన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల్లో గోదావరి జలాలతో నింపడానికి తగు ప్రణాళికలు రూపొందించి జిల్లాను కాలుష్యం భారీ నుంచి కాపాడాలని వ్యవసాయం కుల వృత్తులను రక్షించాలని కోరారు.

మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మ దహనం

ఆలేరురూరల్ : అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వైఖరిని నిరసిస్తూ సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఆమె దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మోరిగాడి రమేష్, ఎంఏ ఇక్బాల్, జూకంటి పౌల్, సంగిరాజు, తీగల వెంకటేష్, సుధాకర్, పర్వతాలు, అంగన్‌వాడీ టీచర్లు రమ, లక్ష్మి, కొరుటూరి బాలమణి, విజయ, మంజుల, సంపూర్ణ, ఉపేంద్ర, సరిత, నర్సమ్మ పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మోత్కూరు : స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే (ఎస్ఈఏఎస్-2023) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ ఎం.అగ్గిరాములు అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి.గోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఎస్ఈఏఎస్ పరీక్షా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి ఆర్.రవీందర్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్ పి.సుధాకర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి

అడ్డగూడూరు : ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ శేశగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు అనంతుల దేవాంజీ, రాచకొండ రమేష్, బీరుమల్లు, పూర్ణచందర్, నర్సింహ, లక్ష్మి, యాదమ్మ, మహేష్, మల్లయ్య పాల్గొన్నారు.

ఆరోపణలు చేయడం తగదు

తుర్కపల్లి : ప్రభుత్వ విప్ సునీతపై అసత్య ఆరోపణలు చేయడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో వారి వెంట ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్‌లు ఆంజనేయులు, సత్యానారాయణ, మల్లప్ప, ముత్యాలు, చంద్రమౌళి, అన్నరం రాజు, నల్ల శ్రీకాంత్ ఉన్నారు.